

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

శుక్రవారం | 10 నవంబర్ 2023 | www.navatelangana.com



ఓటేద్దాం



- ప్రజాస్వామ్యానికి ఓటే పునాది
- రండి ఓటేయండి.. పోలింగ్ రోజు సెలవు కాదు
- పౌరుల చేతిలో ఓటు బ్రహ్మాస్త్రం
- 11 నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం
- హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, యాప్స్ రూపంలో...
- చైతన్యం, అవగాహన కార్యక్రమాలు

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది. ప్రతి ఒక్కరికీ ఓటు వజ్రాయుధం. పౌరుల చేతిలో ఓటు బ్రహ్మాస్త్రం. ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. సమాజ స్థితిగతుల్ని మార్చే శక్తి ఓటుది. రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగుపడాలనే తాపత్రయం ఉండడమే కాదు.. విధిగా ఓటేయాలి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం ఓటేద్దాం..! ఈ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు ఎన్నికల కమిషన్ విస్తృతమైన ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఎన్నికల సందర్భంగా మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో ఓటర్ల నమోదు, పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారు. హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, యాప్‌ల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

18 ఏళ్లు నిండిన ప్రతి వయోజనుడికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించింది. ఆ ఓటు ద్వారానే ప్రజాప్రతినిధుల్ని ఎన్నుకునే అవకాశముంది. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ వరకు చట్టసభలకు వెళ్లాలంటే ప్రజల ఆమోదం ఓటు రూపాంలో పొందాలి. అందు కోసమే అందరూ ఓటరుగా నమోదు కావాలి. ఎన్నికల్లో విధిగా అందరూ ఓటేయాలి. ఈ విధమైన చైతన్యం, అవగహనాను పెంచేందుకు జిల్లా కలెక్టర్లు పోలింగ్ బూతు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టారు. ఓటర్ల నమోదు ప్రక్రియ నుంచి ఓటరు జాబితాల తయారీ, ఓటరు ఐడీ కార్డుల జారీ మొదలు అందరూ ఓటే వేసేలా కార్యక్రమాలు చేశారు. ఓటు నమోదు, ఓటు వేయడంతో పాటు ఎన్నికల

2లో...

పటాన్‌చెరులో...
ఎర్రజెండాల సందడి

- మల్లికార్జున్ నామినేషన్‌కు భారీ స్పందన
- కదం తొక్కిన కార్మిక లోకం
- బహిరంగ సభ.. భారీ ఊరేగింపు





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పటాన్‌చెరులో ఎర్రజెండాలు రెపరెపలాడుతున్నాయి. ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడిన సీపీఐఎం ఎన్నికల బరిలో దిగింది. ఇన్నాళ్లు కంపెనీలు, పోరాటాల్లోనే ఎర్రజెండాలు పట్టిన కార్మికులు, శ్రామికులు ఇప్పుడు ఎన్నికల పోరులోనూ ఎర్రజెండాల్ని ఎగరేసేందుకు సిద్ధమయ్యారు. సీపీఐఎం అభ్యర్థిగా కార్మికోద్యమ నేత జే.మల్లిఖార్జున్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తుండడంతో ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. కంపెనీ గుర్తింపు ఎన్నికల్లోనే కాదు పటాన్‌చెరు నియోజకవర్గ ఎన్నికల్లోనూ ఎర్రజెండాను గెలిపించుకుంటామంటూ శ్రామికులు కదం తొక్కారు. బహిరంగ సభ, భారీ ఊరేగింపు, నామినేషన్ కార్యక్రమంలో సీపీఐఎం శ్రేణులు వేలాదిగా పాల్గొన్నారు. సీపీఎం నాయకులు, కార్మికులు, శ్రామికులు, మహిళలు, కళాకారులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఎర్రజెండాలు చేతబూని సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకే మా ఓటు అంటూ నినదించారు. రెడ్ షర్ట్, శారీ ధరించి ఎర్రజెండాపై ఉన్న మమకారాన్ని చాటారు. చాల ఏళ్ల తర్వాత సీపీఐఎం ఎన్నికల్లో పోటీ చేస్తుండడంతో మా ఓటు మా పార్టీకి వేసుకునే అవకాశమొచ్చిందన్న ఆనందం ఆ పార్టీ శ్రేణుల్లో కలినిపించింది. నోటుకు ఓటు కాదు కొట్లాడే ఎర్రజెండాకే మా ఓటు అంటూ గర్జించారు. పేదల పక్షపాతి ఎర్రజెండా అభ్యర్థి గెలుపు కోసం కష్టపడతామంటూ ప్రతిజ్ఞ పూనారు. పటాన్‌చెరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం ఎర్రజెండా

2లో...

చెరుకు రైతుల తరఫున ఆశప్ప నామినేషన్

నవ తెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని మొగుడంపల్లి గ్రామానికి చెందిన చెరుకు రైతు నాయకులు, నిమ్స్ ఉద్యమకారుడు మొగుడంపల్లి ఆశప్ప నామినేషన్ దాఖలు చేశారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం

2లో...



సువిధాతో మేలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ - మెదక్

ఎన్నికల నియమావళిలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, పబ్లిక్ మీటింగులు, ర్యాలీలు, ప్రచార వాహనాలు, తాత్కాలిక పార్టీ కార్యాలయాలు, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, బ్యారికేడ్స్, హెలికాప్టర్ లాండింగ్ లాంటి అన్ని రకాల అనుమతుల కోసం సువిధ ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

2లో...

మీ ఓటు నాకే వేయండి

ఎమ్మెల్యేతో స్వతంత్ర అభ్యర్థి చమత్కారం

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద గురువారం ఓ వింత ఘటన చోటుచేసుకున్నది. నామినేషన్ వేసి తిరిగి వస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే మాణిక్‌రావును..

2లో...



ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- దుబ్బాక రెవెన్యూ డివిజన్ చేసే బాధ్యత నాదే
- 50 వేల మెజారిటీతో ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం
- మెదక్‌లో పద్మ, రాష్ట్రంలో కేసీఆర్ గెలుపును ఆపలేరు
- కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే హక్కులేదు
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

2లో...

నవ తెలంగాణ - దుబ్బాక

'ఉమ్మడి మెదక్ జిల్లా 10 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం. దుబ్బాక రెవెన్యూ డివిజన్ చేసే బాధ్యత నాదే. 50 వేల మెజారిటీతో ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం' అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 'ప్రభాకర్ అన్న మంచి వ్యక్తి. కొందరు రెచ్చగొట్టి దాడి చేయించారు. కుట్రతో కత్తిపోటు గురై ప్రభాకరన్న ఆసుపత్రిలో చికిత్స పొందారు. నాలుగు గంటలు ఆపరేషన్ చేసి ప్రాణం కాపాడారు. అమానుషంగా, దుర్మార్గంగా కత్తితో ఆయనపై దాడి చేశారు. ప్రతిపక్షాలు దుర్మార్గంగా



నీలం అవుట్.. కాట ఇన్

- కాట శ్రీనివాస్‌కే టికెట్ కాంగ్రెస్
- నీలం మధు పేరు మార్పు
- మారిన పటాన్‌చెరు అభ్యర్థిత్వం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ తుది జాబితాను ప్రకటించింది. పటాన్‌చెరు నియోజకవర్గ అభ్యర్థిని మార్పు చేసింది. ముందుగా ప్రకటించిన నీలం మధు పేరును మార్చి పటాన్‌చెరు టికెట్‌ను కాట శ్రీనివాస్ గౌడ్‌కు ప్రకటించారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభ్యర్థి విషయంలో టీపీసీసీ, ఢిల్లీ అధిష్టానం తమ నిర్ణయాన్ని మార్చుకోవడం వెనకాల అనేక చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో కాట శ్రీనివాస్‌గౌడ్ గత ఎన్నికల్లో పోటీ చేశారు. చివరి క్షణాల్లో టికెట్ ఇచ్చినప్పటికీ ఆయనకు 75 వేల వరకుర ఓట్లు వచ్చాయి. అప్పటి నుంచి ఐదేళ్లుగా నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. ఆయనకే ఈ ఎన్నికల్లో టికెట్ ఇస్తారని ఆశపడ్డారు. తీరా బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన నీలం మధును కాంగ్రెస్‌లో చేర్చుకుని ఆయనకు పటాన్‌చెరు టికెట్ ప్రకటించారు. దీంతో నీలం మధు ఢిల్లీ నుంచి వచ్చి పటాన్‌చెరులో భారీ ఊరేగింపు చేశారు. నామినేషన్ వేసేందుకు సిద్ధం చేసుకున్నారు. ఇంతలోనే అభ్యర్థి విషయంలో అధిష్టానం పునరాలోచన చేస్తున్నట్లు సమాచారం తెలియడంతో నీలం మధు హైదరాబాద్‌కు పరుగెత్తారు. తీరా గురువారం

2లో...

పటాన్‌చెరులో ఎర్రజెండాల సందడి



(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి మల్లిఖార్జున్‌కు ఓటేయాలని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు పిలుపు నిచ్చారు. మతోన్మాద బీజేపీ, అవకాశవాద బీఆర్ఎస్, అవినీతి కాంగ్రెస్‌ను ఓడించాలని కోరారు. చట్టసభకు ఎర్రజెండా ఎమ్మెల్యేను పంపాలని అభ్యర్థించారు. సీపీఐఎం కార్యాలయం వద్ద జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. అనంతరం దప్పుల దర్వులతో ఎర్రజెండాల రెపరెపలతో భారీ ఊరేగింపుగా బస్టాండ్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు సాగారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు....

బీజేపీ, కాంగ్రెస్‌వి స్వార్థ రాజకీయాలు

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

నవ తెలంగాణ మిరుదొడి



బిజెపి ,కాంగ్రెస్ నాయకులు స్వార్థ రాజకీయం కోసం పేద ప్రజలు మోసం చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు .గురువారం అక్బర్ పేట, భూంపల్లి మండలం అక్బర్పేట గ్రామంలో బిజెపి, కాంగ్రెస్ నాయకులు స్వార్థ రాజకీయం కోసం పేద ప్రజలు మోసం చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ , బిజెపి పార్టీల నుండి బి ఆర్ ఎస్ పార్టీలో పలువురు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి కార్యకర్తలు ప్రతి ఒక్కరు పేద ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు వస్తున్నారని అన్నారు నేడు బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి నీ గెలుపు కోసం ప్రతి కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని అన్నారు. కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీకి సైనికులుగా ఉండాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు సేవ చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పనిచేయడానికి బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్ రావు ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి , తోట అంజిరెడ్డి , సిద్ది భారతి భూపతి గౌడ్ , బాపురెడ్డి శ్రీనివాస్ గౌడ్, , శ్రీనివాస్ శ్రీరాములు తోపాటు గ్రామాల ప్రజలు సర్పంచ్లు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

అనుమానాస్పద మృతి

నవతెలంగాణ -కొండాపూర్



మహిళ అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారేపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన ఎర్రల్లో నర్సింలుగౌడ్, తుల్జమ్మ(60) భార్య భర్తలు. వీరికి కొంత పొలం ఉంది. కొడుకు, కూతురు పెళ్లిళ్లకు కొంత భూమి అమ్మారు. మిగిలిన భూమిని కౌలుకిచ్చి మునిపల్లి మండలం అంతారంలో అద్దెకు ఉంటూ కళ్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం సామాను సర్దుకుని భార్యాభర్తలిద్దరూ మారేపల్లికి వచ్చారు. తుల్జమ్మ, తుల్జమ్మ కోడలు మంజుల ఇద్దరు భూమి కోసం గొడవ పడగా నర్సింలు బయటకు వెళ్లాడు. మధ్యాహ్నాం ఇంటికి వచ్చి చూడగా అతని భార్య తుట్జమ్మ మృతి చెందింది. ఆమె మెడకు చేతి గోర్ల కాట్లు ఉన్నాయి. మెడ కమ్లి పోయింది. తుల్జమ్మ మృతిపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కే.వినయ్ కుమార్ పేర్కొన్నారు.

ఆటో, ఆర్టీసి బస్సు ఢీ: ఒకరు మృతి

నవతెలంగాణ జోగిపేట



ఆటో, బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, ఎనిమిది మందికి గాయాలైన ఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఎస్ఐ అరుణ్‌కుమార్ కథనం ప్రకారం జోగిపేటలో అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ నామినేషన్ సందర్భంగా అల్లాదుర్గ్ మండలం గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన పలువురు ఆటోలో జోగిపేటకు వచ్చి నామినేషన్ కార్యక్రమం పాల్గొన్నారు. తిరుగు ప్రయాణంలో రాంసాన్‌పల్లి గ్రామ సమీపానికి చేరుకోగానే నారాయణఖేడ్ వైపు నుండి ఎదురుగా వస్తున్న హైద్రాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆటోను బలంగా ఢీకొన్నాయి. ఆటోలో ప్రయాణిస్తున్న దుర్గమ్మ(68) అక్కడికక్కడే మృతి చెందింది. ఇద్దరి కాళ్ల విరగగా, మిగతా ఆరుగురికి గాయాలయ్యాయి. మృతురాలి కుటుంబానికి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, గాయాలపలైన వారికి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేయిస్తామని ప్రకటించారు.

ఓటేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

నియమావళిని విధిగా పాటించేలా కూడా కార్యక్రమాలు చేపట్టారు.

ఓటరు నమోదు ప్రక్రియ

18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చూశారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలోని 11 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ఇతర నియోజవర్గాల పరిధిలో ఉన్న మండలాల్లోనూ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాలతో పాటు మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు ప్రక్రియను నిర్వహించారు. ఓటర్ల నమోదు గడువు గత నెల 31 వరకు ఉండడంతో భారీ ఎత్తున యువ ఓటర్లు నమోదయ్యారు. వీరి పేర్లను అదనపు జాబితాగా పాత జాబితాకు కలుపనున్నారు. బీఎల్ఓల పోలింగ్ బూతుల వారిగా ఇంటింటికీ తిరిగి ఓటు నమోదు చేయించారు. ఫ్లెక్సీలు, యాప్‌లు, సోషల్‌మీడియా ద్వారా ప్రచారం చేశారు. కళాశాలలు, విద్యా సంస్థలు, హాస్టళ్లల్లో ఓటు నమోదు గురించి అవగహనా కల్పించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట ప్రాంతాల్లో పారిశ్రామిక వాడల్లో ఓటర్ల నమోదు పెంచారు. వలసొచ్చి నివశిస్తున్న వాళ్లందరికీ స్థానికంగా ఓటు హక్కు కల్పించడంతో పటాన్‌చెరు లాంటి నియోజకవర్గంలో లక్షలాది మంది ఓటర్లు నమోదయ్యారు. సంగారెడ్డిలో 1355958 మంది ఓటర్లు, సిద్దిపేట జిల్లాలో 688823 మంది, మెదక్ జిల్లాలో 434275 మంది ఓటర్లున్నారు. ఓటు నమోదు ద్వారా ఓటర్ల సంఖ్య బాగా పెరిగిందని అధికారులు పేర్కొంటున్నారు.

పోలింగ్ శాతం పెంచే కృషి

ఓటరుగా నమోదు కావడమెంత ముఖ్యమో విధిగా ఓటేయడమూ అంతే ముఖ్యమనే విషయాల్ని ప్రచారం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు, జహీరాబాద్, అందోల్, సంగారెడ్డి, నారాయణఖేడ్, సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, మెదక్ జిల్లాలోని నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాల్లో పట్టణాలు, పల్లెల్లో విస్తృతంగా హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు పెట్టి ప్రచారం చేశారు. పనుల్లో పడి ఓటు వేయని శ్రామికుల్ని చైతన్య పరిచేలా ఆ శ్రామికుల్లో ఒకరు 'అన్నా ఓటేసివస్తా..అనే హోర్డింగ్‌లు పెట్టారు. 'హే..! బ్రో..!! ఓటేద్దాం..!!!. 'బయ్యా..! ఖచ్చితంగా ఓటేద్దాం..!! అనే హోర్డింగ్‌ల ద్వారా యువత ఓటేసేలా చైతన్య పర్చారు. 'ఆలోచించండీ ఒక్క క్షణం..ఛలో ఓటేద్దాం' ప్రజాస్వామ్యానికి ఓటు పునాధి, ఖచ్చితంగా ఓటేద్దాం..నిజాయితీగా ఓటేద్దాం.. ఇలా అనేక రూపాల్లో చైతన్య పర్చేలా ప్రచారం సాగించారు. గతంలో సగటు పోలింగ్ శాతం 65కు మించట్లేదు. ఈ ఎన్నికల్లో 85 శాతం వరకు పోలింగ్‌ను పెంచేలా కార్యక్రమాలు చేస్తున్నారు. ఓటు వేయని అక్షరాస్యులతో పాటు నిరక్షరాస్యుల్ని సైతం ఓటేసేలా చూస్తున్నారు. పోలింగ్ రోజు సెలవు రోజు కాదు రండీ ఓటు వేయండీ అనే నినాదంతో పట్టణ ఓటర్లను చైతన్యం చేసేలా ప్రచారం సాగుతోంది. నేను ఓటేస్తా అంటూ సినిమా డైరెక్టర్లు, విఐపీలు, ఐఎఎస్, ఐపీఎస్‌ల ద్వారా చెప్పించడం ద్వారా విస్తృత ప్రచారమైంది. సోషల్‌మీడియా, మీడియా ద్వారా నిత్యం మూడు జిల్లాల ఎన్నికల అధికారులైన డాక్టర్ శరత్, ప్రశాంత్ జీవన్ పాటిల్, రాజర్షి షాలతో పాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఇదే పనిగా ప్రచారం చేస్తున్నారు.

ఎన్నికల కోడ్‌పై అవగాహన

ఎన్నికల నియమావళి గురించి కూడా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. ఆ రోజు నుంచే నియమావళి గురించి విస్తృతంగా ప్రచారం చేశారు. రాజకీయ పార్టీలు, పౌర సంఘాలతో సమావేశాలు నిర్వహించి కోడ్ అమలు గురించి చర్చించారు. ప్రచారాలు, ప్రలోభాలు, నగదు, వస్తువుల పంపిణీ, ప్రసంగాల విషయంలో నియమావళ్లీ ఎలా ఉంటుందనే వి షయాలు ప్రచారం చేశారు. నగదు, వస్తువుల పంపిణీపై దృష్టి సారించి చెక్‌పోస్టులు పెట్టి కోట్లరూపాయల నగదు, బంగారం, వెండి ఇతర ఆభరణాల్ని సీజ్ చేశారు. విజిల్ యాప్ ద్వారా ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. టోల్‌ఫ్రీ నెంబర్, వాట్సాఫ్ నెంబర్, ఈ మేయిల్ ఇచ్చి కోడ్ ఉల్లంఘనపై పిర్యాదులు స్వీకరిస్తున్నారు. అభ్యర్థుల ఖర్చులపై వ్యయ పరిశీలకుల్ని పెట్టి లెక్కలు తీస్తున్నారు. పేయిడ్ ఆర్టికల్స్‌పై మీడియాపై నిఘా పెట్టారు. రెచ్చగొట్టే ఉపన్యాసాలు, తప్పుడు పోస్టులు పెట్టడం కూడా నియంత్రణ చేస్తున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడటం బాధాకరం. చావు బతుకుల్లో ఉంటే మానవత్వం లేకుండా మాట్లాడుతున్నారు. అలాంటి వారికి గుణపాఠం చెప్పాలి. ఒక్కొక్కరు ఒక్కో ప్రభాకర్ రెడ్డి కావాలి' అన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, మామిడి మోహన్ రెడ్డి, కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ,భూంపల్లి మనోహర్ రావు, సోలిపేట సతీష్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పిటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ అస్క రవి,పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,ఏఎంసీ చైర్ పర్సన్ జ్యోతి కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే నైతిక హక్కులేదు

నవ తెలంగాణ - సిద్దిపేట

కాంగ్రెస్, బీజేపీ పక్క రాష్ట్రాల నుంచి నాయకులు తెచ్చుకొని ప్రచారం చేస్తోందని, 24 గంటల విద్యుత్, ప్రతిరోజు మంచినీరు ఇవ్వకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని, వారికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం మంత్రి నామినేషన్ వేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న నాడు కాంగ్రెస్ ఏమీ చేయలేదని, కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సైతం ఏమీ చెస్తలేవని, తెలంగాణలో చేస్తరని నమ్మితే మోసపోతామన్నారు. ఒకనాడు తెలంగాణ అంటే రైతు ఆత్మహత్యలు, అకలి చావులు, వలసలు ఉండేవని, సీఎం కేసీఆర్ 10 ఏండ్లు కష్టపడి వలసలు, రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణను దేశానికి దిక్సుచిగా నిలిపింది కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన ఘనత సిద్దిపేట ప్రజలదని, మరోమారు అత్యధిక మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, సాయిరాం, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో పద్మ, రాష్ట్రంలో కేసీఆర్ గెలుపును ఆపలేరు

నవతెలంగాణ - మెదక్

బీజేపీ, కాంగ్రెస్ లో టిక్కెట్లను తక్కెట్ల పెట్టి మరీ అమ్ముతున్నారని ఆ పార్టీకి చెందిన పలువురు నేతలే చెపుతున్నారన్నారని, ఇలాంటి వారు రాష్ట్రాన్ని సురక్షితంగా పాలిస్తారా అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. గురువారం మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి తరపున నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్ కు అందజేశారు. అనంతరం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ.. తెలంగాణలో అమలుచేస్తున్న పథకాలను కాంగ్రెస్, బిజేపి పాలిత రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు డిల్లీ పాలన చేస్తున్నాయని, ప్రజలకు ఏమీ కావాలన్నా డిల్లీ పెద్దలను అడగాల్సిన పరిస్థితి ఉంటుందని, ఇక ప్రభుత్వ పథకాలను ఎలా ఇస్తారని ఎద్దేవ చేశారు. తెలంగాణాలో రైతు బంధు, కేసీఆర్ కిట్, మంచి నీళ్ల, రైతు బీమా వంటి అనేక పథకాలను చేరువ చేసిన కేసీఆర్ ఉండగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి రిస్క్ తీసుకోవడం ఎందుకని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏబుల్, స్టేబుల్ లీడర్ గా కేసీఆర్ ఉండగా ఇతర పార్టీలు అవసరం లేదనే దోరణిలో ప్రజలు ఉన్నారన్నారు. మెదక్ లో పద్మ, రాష్ట్రంలో కేసీఆర్ గెలుపును ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తంచేశారు. జెడ్పీటీసీగా రాజకీయాల్లోకి వచ్చిన పద్మాదేవేందర్ రెడ్డి 22 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్నారన్నారు. శాసన సభ ఉప సభా పతిగా పనిచేసిన పద్మ మెదక్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారని తెలిపారు. అభివృద్ధి అంటే తెలియని కొందరు అజ్ఞానులు మెదక్ ను ఎంతో అభివృద్ధి చేసిన పద్మను విమర్శించడం అవివేకానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు, జిల్లాలో ఎన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయో తెలియని వారు కూడా అభివృద్ధి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలకు మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, శశిధర్ రెడ్డి లతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నీలం అవుట్.. కాట ఇన్

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి ప్రకటించిన జాబితాలో పటాన్‌చెరు టికెట్ కాట శ్రీనివాస్ గౌడ్‌కు కేటాయించడంతో సీను మారిపోయింది. కాట శ్రీనివాస్‌కు టికెట్ రాకపోయే సరికి ఆయన అనుచరులు ఏకంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇంటినే ముట్టడించి ఆందోళన చేశారు. శ్రీనివాస్ గౌడ్ భార్య తన భర్తకు టికెట్ ఇవ్వకుండా వంద కోట్లకు అమ్ముడు పోయి జగ్గారెడ్డి, రేవంత్‌రెడ్డి కలిసి నీలం మధుకు టికెట్ ఇప్పించారని ఆరోపించారు. శ్రీనివాస్ గౌడ్‌కు టికెట్ ఇవ్వకపోవడంతో దామోదర రాజనర్సింహ్మ సైతం అసంతృప్తికి గురయ్యారు. పటాన్‌చెరులో నీలం మధు కాట శ్రీనివాస్‌కు ఇవ్వడం వల్లనే కాంగ్రెస్ గెలుస్తుందన్న అభిప్రాయంతోనే పేరు మార్చినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో పటాన్‌చెరులో మారిన అభ్యర్థిత్వం వల్ల కాట శ్రీనివాస్ గౌడ్ శిబిరంలో సంతోషం వ్యక్తమవుతోంది. మరో పక్క నీలం మధు శిబిరం తీవ్ర నిరాశకు గురైంది. నీలం మధు కాట శ్రీనివాస్‌కు సహకరిస్తారా..? లేక తిరుగుబాటు చేసి ఆయన సైతం ఎన్నికల్లో పోటీ చేస్తారో..? చూడాలి.

సువిధాతో మేలు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సరైన వివరాలు దరఖస్తులో పొందుపర్చాలన్నారు. కేవలం 48 గంటల్లోనే అనుమతులు ఇస్తారన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలను సీవిజిల్ యాప్ ద్వారా పంపాలన్నారు. సీవిజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ప్రలోభాలు నగదు, మద్యం, చీరలు, వస్తువుల లాంటి సంబందించిన పిర్యాదులను1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ లో సమాచారం ఇవ్వాలని, 24 గంటలు అందుబాటులో ఉంటదని తెలిపారు.

మీ ఓటు నాకే వేయండి

(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర అభ్యర్థి ఆశప్ప పలకరిస్తూ.. 'సార్ మీ ఓటు నాకే వేయండి' అంటూ చమత్కరించారు. దాంతో అక్కడ ఉన్న వారు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎమ్మెల్యే కూడా నవ్వుతూ మాట్లాడడంతో కాసేపు సరదా వాతావరణం నెలకొన్నది. అక్కడే ఉన్న టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ రామకష్టారెడ్డిను తనకే ఓటును వేయాలని విజ్ఞప్తి చేయడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

చెరుకు రైతుల తరఫున ఆశప్ప నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

వద్ద నుంచి భారీ ర్యాలీగా తరలి వెళ్లిన ఆశప్ప బృందం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను నామినేషన్ వేసినట్లు తెలిపారు. చక్కెర పరిశ్రమను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిమ్స్ రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతంగా భూములు గుంజుకోవడం హెయమైన చర్య అన్నారు. రైతుల మద్దతుతోనే తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

విష్ణు ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే



నవ తెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ కళాశాలలోని సీనియర్ జూనియర్లు అందరూ కలిసికట్టుగా ఉండి మంచి విద్యను అభ్యసించి కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ర్యాంగింగ్ లాంటి చర్యలకు విద్యార్థులు పాల్పడకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తూకాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని తరలించేటప్పుడు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రైతులు సహకరించాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రణాళిక గణాంక అధికారి సందీప్ రెడ్డి, వివో అధ్యక్షురాలు స్వప్న, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఆసుపత్రి నుంచి అంబులెన్స్ లో దుబ్బాకకు బయలుదేరిన కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని, దుబ్బాక ఎమ్మెల్యేగా తిరిగి రావాలని కోరుతూ కాళ్లకల్‌లోని బంగారమ్మ దేవాలయంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, పురం రవిముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పూజలు చేశారు. అంబులెన్స్‌లో వచ్చిన కొత్త ప్రభాకర్‌రెడ్డిని దేవాలయంలోకి రావడానికి వైద్యులు అంగీకరించకపోవడంతో ఆయన కొడుకుతో ఆలయ పూజారి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డి కాన్వాయ్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేగుంట

అక్టోబర్ 30వ తేదీన దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ప్రచారం ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కత్తిపోటుకు గురయ్యారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం దుబ్బాకలో నామినేషన్ వేయడానికి అంబులెన్స్‌లో బయల్దేరారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి మాసాయిపేట వద్ద చేగుంట నాయకులు ఘన స్వాగతం పలికారు. అంబులెన్స్ లో నుంచి నాయకులకు చేతితో అభివాదం తెలిపారు. అనంతరం అంబులెన్స్ వెనకాలే నాయకులు కాన్వాయ్‌గా దుబ్బాకకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రజనకు ప్రవీణ్ కుమార్, రాజగోపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సునీతా రెడ్డి నామినేషన్‌కు తరలి రావాలి



నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి నామినేషన్ పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని బీఆర్ఎస్ జిల్లా విద్యార్థి విభాగం ఇంచార్జ్ చల్లా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున రావాలన్నారు. మరొక్కసారి సునీత లక్ష్మారెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్షా అని మదన్ రెడ్డి అభివృద్ధి పనులు, హరీష్ రావు సహకారంతో సునీత రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. ఇప్పటికే వాకిటి సునీత లక్ష్మారెడ్డి విజయం ఖరారైందని, కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిబుల్ కూడా గల్లంత అవుతాయన్నారు.

తడిసిన వరి ధాన్యం ..తల్లడిల్లిన రైతన్న గుండె



నవతెలంగాణ-టేక్మాల్

అకాల వర్షానికి ఆరు బయట ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి పోయి రైతు కంట్లో కన్నీరు తెప్పించింది. బుధవారం మండలంలో కురిసిన భారీ వర్షం రైతులకు కడగండ్లు మిగిల్చింది. మూడు నెలలు కష్టపడి పండించిన పంట చేతికందిన తరు ణంలో, వరుని రూపంలో వచ్చి విషాదాన్ని మిగిల్చింది. మండల పరిధిలోని పాల్వంచ గ్రామానికి చెందిన సుత్తి వెంకట్రాంరెడ్డి రైతు ఏడెకరాల పంటను కోసి ఆరబెట్టడానికి టార్పాలిన్ కవర్లు వేసి ధాన్యాన్ని ఆర బెట్టారు. ఉదయాన్నే లేచి చూసేసరికి ధాన్యం మొత్తం నీటితో నిండిపోవడంతో, కుటుం బ సభ్యులతో కలిసి నీటిలో నుంచి ధాన్యాన్ని తట్టల్లోకి నింపుతూ ట్రాక్టర్లలో తరలించే ప్రయత్నాలు చేశారు. మండల పరిధిలోని మొత్తం అన్ని గ్రామాలలోని రైతుల పరిస్థితి ఇదేవిధంగా ఉంది.

కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



నవతెలంగాణ-పాపన్నపేట

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం పాపన్నపేట మండల పరిధిలోని ముద్దాపూర్, రామతీర్థం, నర్సింగరావు పల్లి తండా, మోదుళ్ల కుంట తాండా, కందిపల్లి, అమ్రియ తాండా, సోంల తాండా, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంటు, రుణమాఫీ, రైతు బంధు, వృద్ధాప్య పింఛన్లు అందిస్తున్న ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి వైపు నడవాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారంలోకి వెళు ్తుందన్నారు. రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యే మైనంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం చైర్మన్ ఎస్.బాలాగౌడ్, సర్పంచ్‌లు తిమ్మయ్యగారి గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, దాసయ్య, జగన్, జిల్లా, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సోములు, శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి రాములు, వెంకట్ రాములు, వెంకట్ రెడ్డి, నాయకులు జ్యోతి సాయిలు, శ్రీనివాస్, అనీల్ రెడ్డి, బాబాగౌడ్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకం, రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ



నవతెలంగాణ-చేగుంట

ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టింది, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రంలో గురువారం ఐబి గెస్ట్ హౌస్ నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వడియారం గ్రామం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేంద్ర మాజీ మంత్రి బసవరాజ్ పటేల్ హాజరయ్యారు. అనంతరం పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ఇచ్చామని, ఆరోగ్య శ్రీ పథకం, రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశామన్నారు. ఇంద్రమ్మ ఇల్లు ప్రతి ఒక్కరికి ఇచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రుణమాఫీ రెండు లక్షలు, వృద్ధప్య పింఛన్లు పెంచుతామని, రూ.500లకే వంట గ్యాస్ ఇస్తామన్నారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గతంలో ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప, ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. మండలాన్ని శ్రీనివాస్‌రెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేసి దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్, నాయకులు స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, శ్రీనివాస్, సర్పంచ్ భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్, బూత్ కమిటీ అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు, దౌల్తాబాద్ మండల మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, నాయకులు పంచమి గణేష్, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించేందుకు సమీక్ష

జిల్లా విద్యాధికారి రాధా కిషన్



నవతెలంగాణ-వెల్దుర్తి : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తీసు కోవాల్సిన చర్యలు గురించి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లతో జిల్లా విద్యాధికారి రాధాకిషన్ చర్చించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంఈఓ శ్రీనివాసులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయా సబ్జె క్టుల లెసన్ ప్లానింగ్ తదితర అంశాలపై సమీక్షించా మన్నారు. బోధనకు సంబంధించిన ఆయా అంశాలపై స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు తగు సలహాలు సూచనలు చేశామన్నారు. ప్రాథమిక స్థాయి సబ్జెక్టులపై గుణాత్మక విద్య సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు, గతంలో ఎఫ్ఎల్ఎంలో విద్యను బలోపేతం చేయడంలో భాగంగా ఇచ్చిన శిక్షణల అమలు తీరును చర్చించారు. దానిలో ఉన్న లోటుపాట్లపై ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే అంశంపై స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో చర్చించారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో చర్చించి రానున్న వార్షిక పరీక్షలు దృష్టిలో పెట్టుకొని ఇష్టంగా కష్టపడి చదువుకోవాలని సూచించారు. 10/10 జీపి సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయుల బృందం, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు చేగుంట విద్యార్థులు



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు మెదక్ జిల్లా చేగుంట కేజీబీవి విద్యార్థులు ఎంపికయ్యారు. పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్ ఎస్సిఆర్టీ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మెదక్ కేజీబీవిలో జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం జిల్లా స్థాయి ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధాకిషన్ హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ పోటీలలో చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో అల్లాదుర్గం, కేజీబీవీ, తృతీయ స్థానంలో మెదక్ కేజీబీవీ విద్యార్థులు సాధించారు. ప్రథమ స్థానం పొందిన చేగుంట విద్యార్థులు ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా అంజాగౌడ్, లక్ష్మీప్రసన్న, ప్రవీణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆకాడమిక్ అధికారి సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి నీలకంఠం, కెజిబివి ఎస్వో కవిత, ఉపాధ్యాయులు సిద్దు, రాజు, భిక్షపతి, నర్సింలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని నస్కల్ గేటు వద్ద చెక్ పోస్టులో ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకొని వెళుతున్న వారి వద్ద నుంచి రూ. 1.14 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్ళినట్లయితే స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సునీత పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళారైతులకు విత్తనాల పంపిణి



నవ తెలంగాణ-చేగుంట

మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో హైటెక్ సీడ్ డైరెక్టర్ రేయాన్ జాన్ యు.యస్ గురువారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మహిళారైతులకు సెహగల్ ఫౌండేషన్ ద్వారా హైటెక్ సీడ్ కంపెనీ సహాయంతో పేరిటితోట పెంపకం కొరకు 10 రకాల కూర గాయల విత్తనాల కిట్ అలాగే సోలార్ స్ప్రే పంపును అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు సెహగల్ ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాల గురించి, సెహగల్ ఫౌండే షన్ వారు ఇచ్చిన విత్తనాలు, పోషకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, వారి సేవ మరు వలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ ప్రిన్సిపాల్ లీడ్ సల్హాహుద్దీన్ సైఫీ, బాలరాజ్ అడ్మిన్ మేనేజర్, మనోజుకుమార్ ఐటిహెడ్, సునీల్ కుమార్, మారుతి, విజయ్, శ్రవణ్, మహిళా రైతు సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ నామినేషన్‌కు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

రాష్ట్ర పార్టీ కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలు చేస్తుం డడంతో మనోహరాబాద్ మండలంలో నుంచి మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీగా బీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని దండుపల్లి వద్ద రాష్ట్ర పార్టీ కార్యదర్శి, మండల ఎన్నికల ఇంచార్జ్ పన్యాల భూపతిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. కేసీఆర్‌ను లక్షకు పైగా మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం సుమారు రెండు వేల మందితో భారీ ర్యాలీగా గజ్వేల్‌కు తరలివెల్లారు. రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్, ఉమ్మడి మండలాల పీఏసెస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, పురం రవిముదిరాజ్, రైతు బంధు కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, మంగ్యా నాయక్, నరేష్‌ముదిరాజ్, అంజనేయులు, ఉదయ్ రంజన్‌గౌడ్, కోనేరు సురేష్‌కుమార్, సర్పంచ్‌లు నాగభూషణం, నర్సయ్య, నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, పల్లపు రమేష్, పంజా భిక్షపతి, కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కొనసాగిన నామినేషన్ల పర్వం

- సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు తరఫున నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-సిద్దిపేట

నామినేషన్ల పర్వం గురువారం కొనసాగింది. సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయంలో మంత్రి హరీశ్‌రావు తరఫున మునిసిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, మార్కెట్ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు, సర్పంచ్ శశి యాదగిరి, మోహన్‌లాల్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

ఎస్పీ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన చక్రధర్ గౌడ్

నవతెలంగాణ-సిద్దిపేట

ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చక్రధర్ గౌడ్ గురువారం బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా సిద్దిపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రమేష్ బాబుకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

దుబ్బాకలో 7 నామినేషన్లు

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక అసెంబ్లీ స్థానానికి గురువారం 7 నామినేషన్లు దాఖలైనట్లు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. బీఆర్ఎస్ నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి-2 సెట్లు, బీఎస్పీ నుంచి సలకం మల్లయ్య -2 సెట్లు, కాంగ్రెస్ నుంచి చెరుకు శ్రీనివాసరెడ్డి, ఆబాద్ పార్టీ నుంచి గొల్లపల్లి విజయ్ కుమార్, ఇండియా బందు పార్టీ నుంచి గుండుకాడి కరుణాకర్‌లు నామినేషన్లను దాఖలు చేశారని వారు వెల్లడించారు.

16 నామినేషన్ల దాఖలు

నవతెలంగాణ-సిద్దిపేట

20 సెట్ల నామినేషన్లు గురువారం దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 మంది అభ్యర్థులు గురువారం 20 సెట్ల నామినేషన్లు వేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా హరీశ్ రావు, స్వతంత్ర అభ్యర్థిగా మామిడాల రాములు, గాధగోని చక్రధర్ గౌడ్ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా, గువ్వల సంతోష్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా, చెన్నోజు రాజు స్వతంత్ర అభ్యర్థిగా, బొమ్మల ప్రవీణ్ కుమార్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) అభ్యర్థిగా, ఏటి ఆంజనేయులు స్వతంత్ర అభ్యర్థిగా, కొలిమి మల్లేశం స్వతంత్ర అభ్యర్థిగా, బర్రె మల్లయ్య స్వతంత్ర అభ్యర్థిగా, ధర్మాజీపేట ప్రతాప్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా, దూది శ్రీకాంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా, రజినీకర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా, ఎక్కల దేవి లింగం స్వతంత్ర అభ్యర్థిగా, మోత్కు సాయి స్వతంత్ర అభ్యర్థిగా, హరికృష్ణ కాంగ్రెస్ అభ్యర్థిగా, బాబు స్వతంత్ర బహుజన సమాజ్ పార్టీ నుంచి నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

నామినేషన్ దాఖలు చేసిన నీరుడి ప్రసాద్

నవతెలంగాణ-గజ్వేల్

నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లన్న సాగర్ ముంపు గ్రామాల బాధితుడు నీరుడు ప్రసాద్ సీఎం కేసీఆర్ మీద పోటీకి సై అంటూ గురువారం ఆర్డీఓ కార్యక్రమంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా నీరుడి ప్రసాద్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో గజ్వేల్ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి బ్లూ ఇండియా పార్టీ నుంచి బీఫాం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, కమ్మేట బూపాల్, మధు, వెంకట స్వామి, జలంధర్ చారి, కర్ణాకర్, వేముల ఘట్ వాసులు పాల్గొన్నారు.

బీఎస్పీ తోనే బహుజనులకు సమన్యాయం

నవతెలంగాణ-దుబ్బాక

బహుజనులకు సమన్యాయం బీఎస్పీ తోనే సాధ్యమని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి సల్కం మల్లేశం యాదవ్ అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఐఓసీ కార్యాలయంలో గల ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన 2 సెట్ల నామినేషన్లను దాఖలు చేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరూ ఏకమై ఏనుగు గుర్తుకు ఓటు వేయాలన్నారు. బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు జింక సంజీవ్, ఇన్చార్జ్ అనాజిపూర్ సంజీవ్, ఉపాధ్యక్షులు జీడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజు, సుద్దాల రాజు ఉన్నారు.

నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలి

- స్వతంత్ర అభ్యర్థి చికుర్తి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు తనను ఒక్కసారి ఓటేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి చికుర్తి.లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా చీకుర్తి లక్ష్మారెడ్డి ఆర్ డిఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యంగా నర్సాపూర్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, సంజు, మల్లమ్మ ఉప సర్పంచ్ సందీప్, సిద్ది రాములు, నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు

ఆత్మగౌరవ పోరాటంలో కాంగ్రెస్‌దే విజయం

నవతెలంగాణ-మెదక్

సిద్దిపేట పెత్తన్‌దారి తనానికి, మెదక్ ఆత్మ గౌరవానికి జరిగే పోరాటంలో కాంగ్రెస్‌దే విజయమని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ తరఫున మైనంపల్లి రోహిత్ రావు నామినేషన్ పత్రాలను మెదక్ ఆర్వో అంబదాస్ రాజేశ్వర్ రావుకు సమర్పించారు. ఈ సందర్భంగా మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గ్రామాలు, పల్లెల్లో పర్యటిస్తే ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని తెలిపారు. సిద్దిపేట పెత్తనానికి, మెదక్ ఆత్మ గౌరవానికి జరిగే పోరాటమని ప్రజలు భావిస్తున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలుపొందనున్నట్లు ధీమా వ్యక్తంచేశారు.















తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే మెదక్ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, సుప్రభాతారావు, బొజ్జ పవన్, జీవన్ రావు, పవన్ శ్రీకర్, ఆవుల గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హఫీజ్, పరశురాం భరత్ పాల్గొన్నారు.

పార్టీలలో చేరికలు

నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్‌పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన హమాలి సంఘం అధ్యక్షులు బండకాడి శంకరయ్య, పలువురు హమాలి సంఘం సభ్యులు, బీజేపీ బూత్ అధ్యక్షులు ఇస్తారి స్వామి, చౌదర్ పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరన్నారు. కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండలాధ్యక్షులు అక్కపల్లి బాల్‌నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు గజబింకార్ అశోక్, ప్రధాన కార్యదర్శి కోరంపల్లి యాదవ రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు కమటం మల్లేశం, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఎనగుర్తి గ్రామాధ్యక్షులు ఇస్తారి యాదగిరి, నాయకులు వల్లెపు స్వామి, పట్నం కిషన్, అచ్చంగారి లింగం,వల్లెపు అంజయ్య, వల్లెపు బిక్షపతి, సీనియర్ నాయకులు మాజీ ఏఎంసి డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్‌చారి, కర్రోల్ల కాళిదాసు, ఎర్రోళ్ల బాల్‌నర్సు, గ్రామాధ్యక్షులు చందు, తిప్పనబోయిన స్వామి, విజయ, షేర్‌పల్లి స్వామి తదితరులున్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని రసూలబాద్ గ్రామం నుంచి వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పలు పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పల్లా రాజేశ్వర్ రెడ్డి కండువా వేసి పార్టీలో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం నర్సింలు గౌడ్, వెంకట్ గౌడ్, పెంటగౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలో కెప్టెన్ లక్ష్మీకాంతారావు గురువారం పలు గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్కూరు గ్రామంలో కాంగ్రెస్ నుంచి పంజ సదానందం, చిలుక కిరణ్, ఓదయ్య, రవి, బాలరాజు, విశ్వనాథం, మహేందర్, కిషన్, మల్లారెడ్డి, కుమారస్వామి, ప్రవీణ్, లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంతో మారిందని, ఎమ్మెల్యే సతీష్ కుమార్ వల్ల అక్కన్నపేట మండల కేంద్రంగా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెసరు సాంబరాజు, మాజీ జెడ్పిటిసి మాలోతు బీల్ నాయక్, నక్కరాజు, భూక్య తిరుపతి, మిట్టపల్లి రాజు, గొల్లన రాజు, గుగులోతు కిషన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

సొంత పార్టీని విడిచి ఆవేదనతో మళ్ళి బీఆర్ఎస్ పార్టీలో చేరానని పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరిక్రిష్ణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుడికందుల గ్రామంలో కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి చేరిన విషయం తెలిసిందే. వారు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టిన పార్టీకి అన్యాయం చేయకూడదని తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరనన్నారు. బంగారు గళ్ల కనకయ్య, మద్దూరి కనకరాజు, డప్పు రామచంద్రం, దావులగళ్ళ దిలీప్, ఇస్తారు కనకయ్య, కోయల్‌కార్ కటిక శ్రీకాంత్, వాసూరి నాగరాజులు పార్టీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగను గళ్ళ మల్లయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైరా గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ పాల్గొన్నారు.









జోరుగా పార్టీల ప్రచారం

- పట్టణాలు, గ్రామాలు, వార్డుల్లో ప్రచారం
- కరపత్రాలు, మ్యానిఫెస్టోల పంపిణీ
- తమకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిన

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆయా పార్టీల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు గ్రామాలు, పట్టణాల్లో కలియదిరుగుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. పట్టణాలు, గ్రామాలు, వార్డుల్లో ఓటర్లను కలిసి తమకు ఓట్లు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. కరపత్రాలు, మ్యానిఫెస్టో లను ఓటర్లకు అందజేసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

- **ఆశీర్వదించి ఓటు వేయండి అభివృద్ధి చేసి చూపిస్తా**

నవతెలంగాణ-చేర్యాల

తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. చేర్యాల మండలంలోని ముస్త్యాల, కడవెరుగు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి, శభాష్‌గూడెం గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఎన్నికలు అయిపోయిన నెల రోజులలోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తానన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ బొడకుంటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, అప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ఏఎంసి చైర్మన్, సుంకరి మల్లేశం, మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు, మండల అధ్యక్షులు మాజీ కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కొంగరి గిరిధర్, రాష్ట్ర నాయకులు మేరుగు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ తాటికొండ సదానందం పాల్గొన్నారు.

- **గజ్వేల్‌లో కాంగ్రెస్ విజయం తథ్యం**

నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి భారి మెజారిటీతో గెలువడం ఖాయమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాతూరు గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ సోనియమ్మ రుణం తీసుకునే సమయం వచ్చిందన్నారు. సీఎ కేసీఆర్ 9 సంవత్సరాల పాలనలో ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ కుటుంబ పాలన, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ, ప్రజా సమస్యలను గాలికొదిలిందన్నారు. పాములపర్తి సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి, పార్టీ మర్కుక్ మండలాలు తాండ కనకయ్య గౌడ్, మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి, కాంగ్రెస్‌యూత్ అధ్యక్షులు గుర్రాల నర్సింలు, నాయకులు కాంత్రి, నర్సింలు తదితరులున్నారు.

- **పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

నవతెలంగాణ-మద్దూరు

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంలు అన్నారు. మండలంలోని నర్సాయపల్లి, వల్లంపట్ల, మర్మముల గ్రామాలలో గురువారం పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, ఎంపీటీసీ సత్యకల ఆనందం, మహిళా అధ్యక్షురాలు పోగుల మమతా బిక్షపతి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ మంద సుమన్, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చెట్యారి తిరుపతి, మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి, మంతెన బాల్రెడ్డి, కనకయ్య, బాల్ నరసయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



- **బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు**

నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని రాష్ట్రంలో ప్రజలందరూ బీజేపీ వైపు ఉన్నారని మర్కుక్ మండల బీజేపీ పార్టీ ఇచ్చార్జి మాజీ జడ్పీటీసీ సింగం సత్తయ్య అన్నారు. గరువారం మండల కేంద్రంలో బీజేపీ ప్రచారంలో వారు మాటాడుతూ బీజేపీ మేనిఫెస్టోని వివరిస్తూ గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు ఓటు వేయాన్నారు. 60ఏళ్ల కాం గ్రెస్ పార్టీ పరిపాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమి లేదన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు తోడుపునూరి రమేష్, సాయిరెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు రాజాసింగ్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, బీజేపీ నాయకులు అప్పాల మల్లేశం, అంజిరెడ్డి, ఏగొండ, వెంక ట్ గౌడ్, శంకర్‌రెడ్డి, కొమురయ్య, నర్సింలు, సాయిరెడ్డి పాల్గొన్నారు.

- **ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం**

నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని సర్పంచ్ బొడ్డు నర్సింలు ఆరోపించారు. గురువారం మండలంలోని వర్ధరాజ్‌పల్లి గ్రామాలలో స్వామిరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు.

- **అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలి**

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామాల అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గెలిపించాలని పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్ అన్నారు. గురువారం పందిల్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కరపత్రాలతో పాటు బీఆర్ఎస్ ప్రజలకు అందించి మేనిఫెస్టోను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎంతో కృషి చేశారని, మరోసారి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గెలిపించి హ్యాట్రిక్ ఇద్దామన్నారు.

















- **బీఆర్ఎస్ హామీలు, కాంగ్రెస్ గ్యారంటీలు నీటి మూటలే**

నవతెలంగాణ-బెజ్జంకి

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు, కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన గ్యారెంటీలు నీటి మూటలేనని మానకొండూరు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుగ్గిల్ల, గాగీల్లపూర్,బేగంపల్లి, చీలాపూర్ గ్రామాల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ 60 ఎండ్ల కాంగ్రెస్, 10 ఎండ్ల బీఆర్ఎస్ పాలనను ప్రజలందరం చూసామన్నారు. బీజేపీ మండలాధ్యక్షులు కొలిపాక రాజు, నాయకులు చాడ వెంకట రెడ్డి, బామండ్ల జ్యోతి, ముస్కె మహేందర్, బుర్ర మల్లేశం, గైని రాజు, సంగ రవి, దీటి రాజు, అజయ్ పాల్గొన్నారు.

- **గిరిజనులంతా సతీష్ అన్న వెంట**

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలో గురువారం కేశనాయక్ తండా, లచ్చి నాయక్ తండ, మైసమ్మ వాగు, బండ కింది తండా, మబ్బుకుంట తండా, వెన్యా మోడ్ తండా, డాక్య నాయక్ తాండ , బోరింగ్ తండాలలో గిరిజన నాయకులు అంతా కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్, రాజు నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పేద ప్రజల ప్రభుత్వమన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ఏ ప్రభుత్వం కూడా గిరిజనుల గురించి ఆలోచించలేదని, సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో మండలంలోని 15 తండాలను గ్రామపంచాయతీగా చేసిన ఘనత ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామచంద్రనాయక్, సత్యం నాయక్, వార్డు సభ్యులు మోహన్ నాయక్, కృష్ణా నాయక్, వీరన్న నాయక్, శ్రీనివాస్ నాయక్, సుమన్ నాయక్, జవహర్లాల్ నాయక్ పాల్గొన్నారు.

- **అసమర్థ ఎమ్మెల్యేతో అభివృద్ధికి నోచుకోని హుస్నాబాద్**

నవతెలంగాణ-అక్కన్నపేట

బీఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గం వెనుకబడిందని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ గురువారం మండలంలోని దుబ్బతండా, రాజు తండా, సీతారాం తండా, వంకాయతండా, దాసుతండా, కట్కూర్, చాపగాని తండా, పలుగు తండ, పొన్య తండా, కన్నారం, ఇచ్చులపల్లె, పంతుల్‌తండా, జెండాతండా, పకీర్ తండాల్లో ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోదన్నారు. కాంగ్రెస్ హయాంలో తప్ప, రాష్ట్రంలో చిన్న గ్రామాలు అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, అక్కన్న పేట్ మండల అధ్యక్షులు అయిలయ్య, ఎంపిటిసి సుదీష్ణ, అక్కన్న పేట్ సర్పంచ్ సంజీవ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ ముకుందరెడ్డి, మాజీ ఎంపిటిసి మ్యాక రమేష్, ఫరీద్ పాల్గొన్నారు.

'చింతా' నామినేషన్ కోసం..

- రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రూ.10 వేల చెక్ అందజేత

ననవతెలంగాణ-సదాశివపేట

బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ నామినేషన్‌కు రాఘవేంద్రనగర్ సదాశివపేటకు చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఎర్రోళ్ల రాములు రూ.10వేల చెక్కును అందజేశారు. చింతా ప్రభాకర్ ఎన్నికలో గెలిచి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రోళ్ల చిన్న, వారి కుటుంబ సభ్యులు, బుచ్చిరెడ్డి ,విజేందర్ రెడ్డి ,ఆత్మకూరు నగేష్, వెంకటేశ్వర్లు, నర్సింలు, సరళ పుల్లారెడ్డి, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలే మా బలం.. బలగం..

- సీఎం కేసీఆర్ ఆశీస్సులు.. పటాన్‌చెరు ప్రజల మద్దతుతో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం
- బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజలే తమ బలం.. బలగమని... సీఎం కేసీఆర్ ఆశీస్సులు, పటాన్‌చెరు ప్రజల మద్దతుతో మూడోసారి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం నామినేషన్ వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అభివద్ధికి ఆమడ దూరంలో నిలిచిన పటాన్‌చెరు నియోజకవర్గాన్ని గత పదేండ్లలో రూ.9000 కోట్లతో అభివద్ధి శిఖరాన నిలిపామన్నారు. గల్లీ నుంచి పట్టణం వరకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అర్హులైన ప్రతీ ఒక్కరికి వివిధ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ప్రధానంగా అమలు చేసిన ప్రతి పథకాన్ని పూర్తిపారదర్శకతతో అందిస్తూ, సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. ఇదే స్ఫూర్తితో మూడోసారి పటాన్‌చెరు నియోజకవర్గంలో గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానా దేవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





బీఎస్పీ అభ్యర్థిగా చక్రధర్ ఎంపిక పట్ల హర్షం



నవతెలంగాణ-నంగునూరు : బహుజన్ సమాజ్‌పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చక్రధర్ గౌడ్‌ను ఎంపిక చేయడం పట్ల మండల బీఎస్పీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ముంద్రాతి లింగం మాట్లాడుతూ బహుజన్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలనుసారంగా చక్రధర్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవాలి



నవతెలంగాణ-తొగుట

రైతులు కల్లాల వద్ద ధాన్యం అరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఏఈఓ నవీన్ సూచించారు. గురువారం లింగాపూర్, వెంకట్రావు పేట,చందాపూర్ గ్రామాలలో ఐకేపీ సీసీ దేవదాస్, వరలక్ష్మి లతో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఏ గ్రేడ్ మద్దతు ధర రూ.2203, కామన్ గ్రేడ్ మద్దతు ధర రూ.2183 చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, సీఏలు ఉన్నారు.

గజ్వేల్‌కు తరలిన గులాబీ శ్రేణులు



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంతోపాటు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు కేసీఆర్‌కు మద్దతుగా మర్కుక్ నుంచి గజ్వేల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య తదితరులున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-జగదేవపూర్

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్ అన్నారు. టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్, పెండింగ్ డి.ఏలను వెంటనే విడుదల చేయాలని, మధ్యలో ఆగిపోయిన ఉపాధ్యాయ బదిలీలలను కేవియట్ దాఖలు చేసి నిర్వహించాలన్నారు. మండల అధ్యక్షులు నేతి శంకర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, నాయకులు సంతోష్, వెలుగు నరేందర్, అంకం వెంకటేశ్వర్లు, పోచం, సోమా చారి, తులసీదాస్, భాస్కర్ పాల్గొన్నారు.

దోశ పోస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ తనకు ఓటు వేయాలని కోరుతూ గురువారం ఉదయం దోశలు పోస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. పట్టణంలో ఉదయం చేతి గుర్తుకే ఓటేసి తనను గెలిపించాలని కోరుతూ హరికృష్ణ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికి లబ్ధి చేకూరుతుందన్నారు.


కొమ్మూరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాన్ని పట్టించుకోలే



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల ఎమ్మెల్యేగా, నర్మెట జడ్పిటీసీగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పనిచేసిన అన్ని రోజులు తను పుట్టిన ఊరుని ఏమాత్రం పట్టించుకోలేదని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో గురువారం ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తన సొంత ఊరైన నర్సాయపల్లి గ్రామాన్ని ఏం అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యేగా, జడ్పిటిసిగా, ఉండి గ్రామ ప్రజలకు దళితులకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. నాయకులు మంతెన బాల్ రెడ్డి, చంద్రారెడ్డి, ఎండి బాదల్, చింతల ఎల్లయ్య, రాములు, బాల్‌నరసయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, కనకయ్య పాల్గొన్నారు.

దుబ్బాక గడ్డ బీఆర్ఎస్ అడ్డా



నవతెలంగాణ-దుబ్బాక

ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన దుబ్బాక గడ్డ బీఆర్ఎస్‌కు అడ్డా అని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బండిరాజు అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో 12వ వార్డు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ 12వ వార్డు అధ్యక్షులు తుమ్మ శేఖర్, ఏఎంసి డైరెక్టర్ మహమ్మద్ ఖలీల్ ఉన్నారు.

ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు నర్మెట విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-నంగునూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న దుబ్బాక మండలం ఆకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి (సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి) టెన్నిస్, వాలీబాల్ పోటీలలో అండర్-14 బాలికల విభాగం నుంచి నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గుండెల్లి వైష్ణ, అండర్-17 బాలికల విభాగంలో 9వ తరగతి చేర్యాల వైష్ణవి చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. అలాగే ఎస్జీఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 8న ఇందిరాగాంధీ స్టేడియం మెదక్‌లో నిర్వహించిన చెస్ క్రీడా పోటీలలో అండర్-17 బాలుర విభాగం నుంచి నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గనబోయిన నీరజ్ కుమార్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా టెన్నిస్, వాలీబాల్, చెస్ క్రీడలలో చక్కటి శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు క్యాతం రాజ్ కుమార్‌ను, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ డాక్టర్ వెంకన్న అభినందించారు.

ఎన్నికల పోలింగ్ విధులు అప్రమత్తంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

శాసనసభ ఎన్నికల పోలింగ్ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గురువారం శాసనసభ ఎన్నికల పోలింగ్ విధుల నిర్వహణపై జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్వోలకు, ఏఆర్వోలకు ఎన్నికల సంఘం సూచించిన ప్రత్యేక విధులను సమన్వయంతో నిర్వహించాలని, ఈనెల 18న నిర్వహించే ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్‌ను పర్యవేక్షించాలన్నారు. అనంతరం ఈవీఎంల కమిషనింగ్ నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి అవసరమైన వాహనాలను రవాణా శాఖ నుంచి సమకూర్చడం జరుగుతుందని, అదనంగా వాహనాలు అవసరముంటే సమకూర్చుతామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి రిసెప్షన్ సెంటర్ వరకు వాహనాలకు జీపీఎస్ అమర్చాలని, నియోజక వర్గాల వారీగా ప్రత్యేక రంగులతో కూడిన బ్యానర్లను వాహనాలకు ఏర్పాటు చేయాలన్నారు. 21, 22, 23 తేదీలలో ఎన్నికల పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజు ఈసీఐ నిబంధనల మేరకుపోలింగ్ సిబ్బంది పోలింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ ఎలక్షన్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక, సిద్దిపేట హుస్నాబాద్ ఆర్వోలు గరిమ అగ్రవాల్, రమేష్ బాబు, బెన్ సాలెం, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా రవాణా శాఖ అధికారి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష





నవతెలంగాణ-దుబ్బాక

సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయానికి శ్రీరామరక్ష అని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ (ఏఎంసీ) చింతల జ్యోతి కృష్ణ అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. ఎవరెన్ని మ్యాజిక్కులు జిమ్మిక్కులు చేసినా వచ్చే శాసనసభ ఎన్నికల్లో దుబ్బాకలో గెలిచేది కొత్త ప్రభాకర్ రెడ్డి యేనని స్పష్టం చేశారు. ఎంపీటీసీల ఫోరం దుబ్బాక మండలాధ్యక్షులు మంద చంద్ర సాగర్, బీఆర్ఎస్ నాయకులు దమ్మగోని ప్రశాంత్ గౌడ్, ఎర్రోళ్ల రాజు పలువురున్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి నామినేషన్‌కు మండలంలోని అల్వాల, అందే, మిరుదొడ్డి నుంచి పలు గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, జడ్పిటిసి లక్ష్మీ లింగం మాట్లాడుతూ హత్యాయత్నం జరిగిన 10 రోజుల తర్వాత మొదటిసారిగా కొత్త ప్రభాకర్ రెడ్డి నామినేషన్ వేయడానికి దుబ్బాక వస్తున్నారని తెలియడంతో, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారన్నారు. ధర్మారం బాబు, దారి మల్లయ్య, దిలీప్ రెడ్డి,హైమద్, భూపతి గౌడ్ శివ, సోమేశ్వర్ రెడ్డి, కిష్టయ్య, ప్రసాద్, చార్వాక కుమార్, బాబు పాల్గొన్నారు.

మాక్‌పోల్ ప్రక్రియ క్షుణ్ణంగా నేర్చుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

మాక్‌పోల్ ప్రక్రియ క్షుణ్ణంగా నేర్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధ్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్‌తో 4 నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు ఈవీఎం మీషన్‌లపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఈ శిక్షణ తరగతులు అవసరమన్నారు. ఈవీఎంల అనుసంధానం, మాక్ పోల్ ప్రక్రియ క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనింగ్ ప్రధాన అధికారి అయోధ్య రెడ్డి మరియు సిబ్బంది, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటించాలి



నవతెలంగాణ-తొగుట : ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డిఏను ప్రకటించాలని ఎస్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రంగారావు అన్నారు. గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలో సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లతో కూడిన బదిలీలు కావాలన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మ్యాడ శ్రీధర్, మండల అధ్యక్షులు ఉపేందర్, రాంచంద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హరీశ్‌రావును 1.50 లక్షల మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

దేవుడు ఆశీస్సులతో మంత్రి హరీశ్‌రావుకు లక్ష యాభై వేల మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ సదాశివరెడ్డి అన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, గ్రామ సమన్వయ కమిటీ మెంబర్లు గణగోని కిషన్, ప్రశాంత్ బూత్ కమిటీ కమిటీ ఇంచార్జి ఎర్రం నవీన్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, సాయి రెడ్డి, మహేష్, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

అరుణాచలగిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సు

నవతెలంగాణ-దుబ్బాక

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా అరుణాచల పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షణ చేయాలన్న కాంక్ష ఉన్నవారికి సిద్దిపేట డిపో నుంచి ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని సిద్దిపేట, దుబ్బాక డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న కాణిపాక విఘ్నేశ్వర, వేలూరు శ్రీ మహాలక్ష్మి గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకుని 26న అరుణాచలం చేరుకుంటుందన్నారు. గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత 27 న సాయంత్రం 6 గంటలకు బయలుదేరి 28న ఉదయం జోగులాంబ అమ్మవారి శక్తి పీఠ దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 9 గంటలకు సిద్దిపేటకు చేరుకుంటుందన్నారు. సిద్దిపేట, దుబ్బాక పరిసర ప్రాంతాల భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ (9959226271, 7382875119) సంప్రదించాలన్నారు.

ఆలయ భూముల్లో నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తాం

ఆలయ ఈవో బాలాజీ

నవతెలంగాణ-కొమురవెల్లి

ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కూల్చివేస్తామని ఆలయ కార్యనిర్వహణ అధికారి అలూరి బాలాజీ హెచ్చరించారు. మల్లన్న దేవాలయ స్థలం సర్వేనెంబర్ 228లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని పత్రికల్లో వార్తలు రావడంతో, ఇటీవల ఆలయ ఈవో బాలాజీ రెవెన్యూ సర్వేయర్‌తో సర్వే నిర్వహించారు. మక్కపల్లి చిన్న పర్వతాలు అనే ఒగ్గు పూజారి ఆలయ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టినట్టు తేలడంతో గురువారం బుల్డోజర్‌తో కూల్చి వేశారు. మరికొంతమంది ఆలయ భూములలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్టు తేలిందనీ వాటిని కూడా త్వరలోనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కూల్చివేస్తామని ఆలయ ఈవో తెలిపారు.





చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-జోగిపేట

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధనలక్ష్మి అన్నారు. జోగిపేటలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గురువారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహనను ఏర్పరచుకోవాలని, ముఖ్యంగా పోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా అన్యాయం జరిగితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. చక్కటి క్రమశిక్షణను అలవర్చుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ వయసులోనే మంచి లక్ష్యం ఏర్పరచుకొని పట్టుదలతో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నర్సింలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలతో అందరికీ సంక్షేమం..

నవతెలంగాణ-పటాన్‌చెరు

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రజలందరికీ సంక్షేమం సాధ్యమవుతుందని పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు సతీమణి కవిత ముదిరాజ్ అన్నారు. మండలంలోని చిట్కుల్ గ్రామంలో పార్టీ కార్యకర్తలతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను, అభివృద్ధి ప్రణాళికలను గడప గడపకు వివరించారు. కాబట్టి చేయి గుర్తుకు ఓటేసి నీలం మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నామినేషన్ పత్రాలకు 'చింతా' ప్రత్యేక పూజలు

- అనంతరం మాతృమూర్తి ఆశీర్వాదం
- అక్కడి నుంచి నామినేషన్‌కు

నవతెలంగాణ-సదాశివపేట



బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ మండలంలోని కంబాలపల్లి వెంకటేశ్వర ఆలయాన్ని గురువారం సందర్శించారు. ఆలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని.. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మణికంఠుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తన స్వగృహానికి వచ్చి మాతృమూర్తికి పాదాభివందనం చేశారు. అటు పిమ్మట నామినేషన్ కోసం సంగారెడ్డికి భారీ ర్యాలీతో బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసే తత్వం తనలో లేదన్నారు. ధర్మ బద్ధమైన పాలన కోసం పోరాడేవాడిని అన్నారు. పూటకో మాట, రోజుకో వేషం వేసే విధానం తనది కాదన్నారు. అన్ని వర్గాల వారి సంక్షేమానికి పోరాడేది తానేనన్నారు. ఈ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంలో గులాబి జెండా రెపరెపలా డుంతుదని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, మండలాధ్యక్షుడు పెద్దగొల్ల అంజనేయులు, కంబాలపల్లి సర్పంచ్ శ్రీహరి, ముద్దనాగు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో కాంగ్రెస్ జోరుగా ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జోరు పెంచారు. ఇప్పటికే పట్టణంలోని 29 వార్డులో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పర్యటించి.. కార్యకర్తలో ఉత్సాహాన్ని నింపారు. దీనికితోడు ఇటీవలే మున్సిపల్ మాజీ చైర్మెన్ పట్నం విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చింది. ఈ నేపథ్యంలోనే జగ్గారెడ్డి సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పట్టణంలోని 14,5,7,8,17,18 తదితర వార్డుల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో జగ్గారెడ్డిని గెలిపిస్తే.. గతంలో సిద్దాపూర్‌లో పేదలకు పంపిణీ చేసిన ఇండ్ల స్థలాలకు పొజిషన్ చూపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలో లేకపోయినందుకే.. ఇళ్ల స్థలాల పొజిషన్ ఆగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిద్దాపురంలోని 5 వేల మంది పేదల ఇండ్ల స్థలాలకు పొజిషన్ చూపిస్తామన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని భోరోసానిచ్చారు. ఈ ఎన్నికల్లో జగ్గారెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

విద్యుత్ వైరు మీదపడి ఆవు మృత్యువాత

నవతెలంగాణ-గుమ్మడిదల

విద్యుత్ స్తంభం నుంచి వైరు తెగిపోయి ఆవుపై పడడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఈ ఘటన గుమ్మడిదల గ్రామంలో గురువారం జరిగింది. బాధిత రైతు బీరప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బీరప్పకు చెందిన ఆవు మేత మేస్తుండగా.. పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుంచి వైరు తెగిపోయి ఆవుపై పడింది. దాంతో విద్యుద్ఘాతానికి గురై ఆవు అక్కడికక్కడే మృత్యువాత పడింది. కాగా ఆ ఆవు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని బాధితుడు వాపోతున్నాడు. జీవనోపాధి కోల్పోయానంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటు న్నాడు. ఈ విషయమై రైతు సంఘం రాష్ట్ర నాయకులు మద్దుల బాల్ రెడ్డి మాట్లా డుతూ..



విద్యుత్ వైర్ల కింద మేతమేస్తున్న పశువులపై వైర్లు తెగిపడి ఎన్నో బర్రెలు, ఆవులు మృత్యువాత పడ్డాయన్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి బాధితుడు బీరప్పకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పశువైద్య అధికారిణి డాక్టర్ అరుణ ఘటనా స్థలానికి వచ్చి.. విద్యుత్ వైరు తెగిపడడంతోనే ఆవు మృత్యువాత పడిందని నిర్ధారించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పూర్తి వివరాలు సంబంధిత శాఖ అధికారులకు అందజేస్తామన్నారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారాలి

నవతెలంగాణ-జోగిపేట



అందోల్-జోగిపేట్ ప్లాస్టిక్ రహితంగా మారాలని.. పొల్యూషన్ లేకుండా దీపావళి వేడుకలు జరపాలని అందోల్ జోగిపేట పురపాలక కమిషనర్ తిరుపతి సూచించారు. 'స్వచ్ఛ్ దీపావళి-శుభ దీపావళి' ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం జోగిపేటలోని భగత్ సింఘ్ రోడ్‌లో కమిషనర్ మట్టి ప్రమిదల్లో దీపాలను వెలిగించారు. ప్లాస్టిక్ ప్రమిదలు ఉపయోగించొద్దన్నారు. కాలుష్య కరకమైన టపాసులను కాల్చొద్దన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్లీన్, గ్రీన్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ దీపావళి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, మేప్మా టి.యం.సి బిక్షపతి గౌడ్,అర్.ఐ. నారాయణ, ఆఫీస్ స్టాఫ్ మరియు మెప్మ ఆర్పీ లు పాల్గొన్నారు.

నీలం మధు గెలుపు కోసం పూజలు



నవతెలంగాణ-జిన్నారం

కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గం అభ్యర్థిగా నీలం మధు ముది రాజ్ భారీ మెజార్టీతో గెలవాలని మండ ల కేంద్రమైన జిన్నారంలోని ఏడుపా యల దుర్గామాత ఆలయం వద్ద గురు వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హజరత్ గరీబ్ షావలి దర్గా లో చాదర్ సమర్పణ , అలాగే స్థానిక మహనయి మినిస్ట్రీస్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, పర్వతాలు, మాజీ ఎంపీటీసీ పుట్టిభాస్కర్,వినోద్, సురేష్, రాము, వెంకటేష్, సాజిత్, రాజు, సాయిరెడ్డి, శాతం లింగం,వెంకటేష్, సాయి, యాదగిరి పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహిపాల్ రెడ్డి నామినేషన్ వేయ గా.. ఆయనకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముచ్చటగా మూడోసారి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ జెండాను ఎగరవేయడం ఖాయమని చంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'దామోదర'కు మద్దతుగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-మునిపల్లి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్య ర్థిగా దామోదర రాజనర్సింహా గురువారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెల్సిందే. అయితే ఈ నామినేషన్ కార్యక్రమానికి మునిపల్లి మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు సతీష్‌కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ప్రదీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.



వట్‌పల్లి : మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున దామోదర రాజనర్సింహా నామినేషన్ కార్యక్రమానికి తరలివె ళ్లారు. ఎన్నడూ లేని విధంగా ప్రజలు హస్తం గుర్తుతో కూడిన బ్యానర్లను కటౌట్‌లతో భారీగా బయల్దేరి వెళ్లారు. డప్పు చప్పుళ్లతో, ఆటాపాటలతో ముందుకుసాగారు.



పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండలం నుంచి సుమారు 20,000 మంది కార్యకర్తలు పలు రకాల వాహనాల్లో నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు. వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావడంతో జోగిపేట పట్టణం మొత్తం కిక్కిరిసిపోయింది. ఈ జనసందోహం చూస్తుంటే.. రాజ నర్సింహా భారీ మెజార్టీతో గెలుపొందడయం ఖాయమనిధీమా వ్యక్తం చేశారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులకు కృషి చేయాలని మునిపల్లి మండల విద్యా ధికారి దశరథ్ సూచించారు. మండల ంలోని కంకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మండలానికి బది లీపై విచ్చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు తుకారం, మండల విద్యాధికారి దశరథ్‌లను పీఆ ర్‌టీయూ అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, సం గమేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సదాశివపేట

మండంలోని ఎంకేపల్లి గ్రామ ంలో సర్పంచ్ నాగరిగారి సునంద, బీఆర్ఎస్ యువ నాయకులు నాగరి గారి శేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో పట్టణాలకు ధీటుగా గ్రామాలు అభివృద్ధి చెందా య న్నారు. ఒకప్పుడు వ్యవసాయమే దండగ అనుకున్న రైతులు.. ఇప్పుడు పండ గలా వ్యవసాయాన్ని చేస్తున్నారన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందా లంటే కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు ముదిరాజ్, అప్సర్, షబ్బీర్, వార్డు మెంబర్లు ప్రభువు, రవి, ఫిరోజ్, యాదుళ్ళ, మహీం రాజు, బీఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-కోహీర్



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. మండలంలోని దిగ్వాల్, చింతల్‌ఘట్, కవేలి, కొత్తూర్ గ్రావాల్లో టీఎస్ఐడీసీ చైర్మన్ మహ్మ ద్ తన్వీర్, డీసీఎంఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మెన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంతో పాటు జహీరాబాద్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికలు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తున్నారని, వారి మాటలను నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారు. అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు, బిలాల్‌పూర్ సర్పంచ్ నర్సింలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూమయ్య, మొల్లయ్య, నసీర్ పటేల్, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్ల సంక్షేమానికి తన వంతు కృషి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజ కవర్గం లోని కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్ల సంఘానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలో ఏర్పా టు చేసిన కేబుల్ ఆపరేటర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీరోజు ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండే కేబుల్ ఆపరేటర్లు బీఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆపరేటర్లు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి, నాగనికుంటతాండా సర్పంచ్, బీజేపీ నాయకులు బాబ్యా నాయక్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. చేరిన వారిలో హీర్ సింగ్, ప్రేమ్ సింగ్,థౌర్య నాయక్,జైల్ సింగ్, బల్బిల్ సింగ్,నన్య నాయక్,వినోద్ కుమార్,పండిత్ సింగ్, శంకర్, మాణిక్, అర్యా,ప్రేమ్ సింగ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాఘవ రెడ్డి, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మీ ఆశీస్సులందించి సహకరించండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ముందుకు వెళ్తానని.. వారి అందరి ఆశీస్సులు అందించి సహకరించాలని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పెద్దలను, ముఖ్య నాయకులను కలిసి మద్దతు కోసం అభ్యర్థించారు. వారి అందరి సలహాలు సూచనలతో ముందుకు వెళ్తానని, అందరి తోడ్పాటుతో ఎన్నికల క్షేత్రంలో ముందుకు వెళ్తానన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్టానం తనకు టిక్కెట్ కేటాయించిందన్నారు. గతం నుంచి కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్త ఆశయాలకు తగ్గట్లు పనిచేస్తూ అందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

పిడుగుపాటుతో మహిళ మృతి

నవతెలంగాణ-కోహీర్



పిడుగుపాటుకు గుర్రై మండల కేంద్రానికి చెందిన స్వప్న (34) బుధవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ గురువారం మృతురాలి ఇంటింకి వెళ్లి.. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా ఉంటుందని భరసానిచ్చారు.

నేడు రంజోల్‌లో రైతు సదస్సు

నవతెలంగాణ-జహీరాబాద్

రంజోల్ గ్రామ రైతు వేదికలో నేడు(శుక్రవారం) ఉదయం 10 గంటలకు రైతు సదస్సును నిర్వహించనున్నట్టు ఏఈఓ ప్రదీప్ తెలిపారు. ఉద్యాన కళాశాల విద్యార్థులతో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు రైతు అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కాబట్టి రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

జోరుగా నామినేషన్లు



చింతా ప్రభాకర్ నామినేషన్..

నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజవకర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించి.. పట్టణంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, టీఎన్జీఎస్ మాజీ అధ్యక్షులు రాజేందర్, గ్రంథాలయ చైర్మెన్ నరహరిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, నక్క నాగరాజు గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాజు, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గారెడ్డి నామినేషన్..

సంగారెడ్డి నియోజవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) గురువారం నామినేషన్ వేశారు. ముందుగా నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి కూతురు జయ రెడ్డి, కౌన్సిలర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.



స్వతంత్ర అభ్యర్థిగా రామచందర్ నామినేషన్..

సంగారెడ్డి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోలీస్ రామచంద్ర నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు వారి అభివృద్ధి కోసం పనిచేసే నాయకులకు మాత్రమే ఓట్లు వేయా లని కోరారు. ఇక్కడ గెలిచి హైదరాబాదులో ఉండి నియోజకవర్గాన్ని విస్మరించే వారికి ఓటు వేయొద్దన్నారు. దళితబంధును అమలు చేయని వారికి ఓటు అడిగే అర్హత లేదన్నారు. ఇక్కడి ప్రజల అభివృద్ధి కోసం తాను నిరంతరం పనిచేస్తానని.. కాబట్టి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



పటాన్‌చెరులో మహిపాల్‌రెడ్డి నామినేషన్

నవతెలంగాణ-పటాన్‌చెరు

వేలాది మంది గులాబీ దండు వెంట రాగా తల్లి, అక్కచెల్లెళ్ల ఆశీస్సులు తీసుకుని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. భారీ ర్యాలీతో వచ్చిన పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి గురువారం నామినేషన్ వేశారు. మొదటగా పటాన్‌చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాల యం, చైతన్య బస్తి హనుమాన్ దేవాలయాల్లో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వగృహంలో తల్లి మణెమ్మ, అక్కా చెల్లెలు, మనుమరాళ్ళ ఆశీ స్సులు తీసుకుని సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. తద నంతరం రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంను దర్శించుకుని నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజ లు నిర్వ హించారు. పండితుల ఆశీర్వచనం తీసుకుని.. శాసనమం డలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారా యణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రచార రథంపై ర్యాలీగా పటాన్‌చెరు వచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉద యం 11 గంటలకు పటాన్‌చెరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధి కారికి మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు.. వారి తోపాటు ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి గూడెం యాద మ్మ మహిపాల్ రెడ్డి సైతం మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

అందోల్‌లో 7 నామినేషన్లు

నవతెలంగాణ-జోగిపేట

అందోలు నియోజకవర్గ శాసనసభ స్థానానికి గురువారం 7 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున దామోదర రాజనర్సింహ, ఇండిపెండెంట్ అభ్యర్థిగా త్రిష, బీజేపీ తరఫున బాబూ మోహన్, బీఎస్పీ తరఫున రెండో సెట్, అభ్యర్థి ముప్పారం ప్రకాశం, ఇండిపెండెంట్‌లుగా సురేఖ నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు.

అందోల్‌లో దామోదర్ రాజనర్సింహా..

నవతెలంగాణ-జోగిపేట

మాజీ ఉప ముఖ్యమంత్రి, సీడబ్ల్యూసీ సభ్యుడు, అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహా గురువారం నామినేషన్ వేశారు. అంతకుముందు స్థానిక రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం భారీ ర్యాలీగా జోగిపేటకు చేరుకున్నారు. జన సందోహం మధ్య ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని.. నామినేషన్ పత్రాలను అందజేశారు. అతంతరం ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదన్నరేండ్లుగా ముప్పై లక్షల నిరుద్యోగ యువత, మహిళలు, రైతులు ఎంత బాధపడుతున్నారో అందరికి తెలుసని.. వారీ బాధలు పోవాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. అందోల్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర సతీమణి పద్మిని, కూతురు త్రిష, మాజీ మార్కెట్ చైర్మెన్ పద్మనాభరెడ్డి, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, చిట్టిబాబు, సురేష్, శంకర్, హరిక్రిష్ణ, నాగరాజు, దుర్గేష్, చందర్, నాయకులు వెంకటేశం, ప్రవీణ్, మల్లేశం, రమేశ్‌గౌడ్, మధు, రాజు, సతీష్ వినయ్‌గౌడ్,ప్రవీణ్‌కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్‌లో 14 నామినేషన్లు..

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గురువారం 14సెట్ల నామినేషన్లు దాఖల అయినట్టు రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాణిక్‌రావు, ఆయన తరఫున పార్టీ నాయకులు మరో మూడు సెట్‌లు, కాంగ్రెస్ తరఫున చంద్రశేఖర్ భార్య ప్రమీల, స్వతంత్ర అభ్యర్థిగా ఆశప్ప రెండోసెట్, బీజేపీ అభ్యర్థి రాంచందర్ రాజ నర్సింహ తరఫున రెండోసెట్, ప్రజాశాంతి పార్టీ నుంచి దశరథ్, ఆర్‌పిఐ తరఫున దుర్గేష్, స్వతంత్ర అభ్యర్థిగా ఏర్పుల అశోక్, ఇండియా ప్రజా బంధు పార్టీ తరఫున బాబు దుర్గయ్య, వీఆర్‌పీ నుం చి సిద్ధార్థ్, బీఎస్పీ నుంచి జంగం గోపి తరఫున రెండోసెట్, ఆధార్‌పార్టీ నుంచి నర్సింహులు మొత్తంగా 14 నామినేషన్లు దాఖలు చేశారు.



జహీరాబాద్‌లో మాణిక్‌రావు నామినేషన్

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాణిక్‌రావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప యాదవులతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి చెందిన తాను.. గత ఐదేండ్లపాటు ఇక్కడి ప్రజలకు సేవ చేశానన్నారు. ప్రజల ఆదరణ చూస్తుంటే తనకు గతం కంటే భారీ మెజార్టీ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ కుతుబుద్దీన్, మహంకాల్ సుభాష్ గుప్తా, అల్లాడి నర్సింలు, శంకర్ నాయక్ ,పెంటా రెడ్డి, మహమ్మద్ తంజీం ,మహమ్మద్ జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



కాట శ్రీనివాస్ గౌడ్..

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తరఫున ఆయన సతీమణి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ వేశారు. నంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కొరకు తాము ఎంత కష్టపడ్డామో అందరికీ తెలుసని.. పార్టీ బీ-ఫామ్ కచ్చితంగా తమకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివానంద్ పాల్గొన్నారు.

బీసీవై నుంచి న్యాయవాది సత్యనారాయణ గౌడ్..

నవతెలంగాణ-సదాశివపేట

భారత చైతన్య యువజన పార్టీ(బీసీవై) నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా న్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రజలు తనను నిండు మనసుతో ఆశీర్వదించి నామినేషన్ వేయించారన్నారు. అధిక మెజార్టీతో గెలిపిస్తే.. భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ నేతృత్వంలో సంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు.



గజ్వేల్‌లో 45 నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : 1983 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంచర్ భూములను ధరణి పేరిట మళ్ళీ వ్యవసాయ భూమిగా మార్చి మాకు తీరని అన్యాయం చేశారని హైదరాబాద్ శంకర్ హిల్స్ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ ఐఓసి బిల్డింగులు 45 మంది నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం వ్యవసాయ భూమి లేఅవుట్లుగా మార్చి తమకు అమ్మారని, ఆ భూమిని ధరణి వచ్చిన టైంలో అగ్రికల్చర్ ల్యాండ్‌గా మార్చారన్నారు. గురువారం 45 మంది నామినేషన్లు వేయగా, మరో 55 మంది శుక్రవారం నామినేషన్లు వేస్తామన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే రసమయి



నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుసుడా చైర్మన్ జీవి రావుతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై వారి ముందుకు వస్తానని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కడగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

నామినేషన్లకు నేడే ఆఖరు

మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

అసెంబ్లీ ఎన్నికలు- 2023 నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగియనుంది. ఈ నెల 3న ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ 10వ తేదీతో ముగుస్తుంది. గురువారం జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో ఉదయం 10 నుంచి 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించారు. జిల్లాలో మొత్తం 13 మంది అభ్యర్థులు 17 నామినేషన్లను దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ కొండపాక : కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారు లో బైక్ అదుపుతప్పి స్తంభానికి ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే... కొండపాకకు చెందిన ఏర్పుల నర్సింలు, గజ్జె నర్సింలుఅనే ఇద్దరు బిఆర్ఎస్ కార్యకర్తలు గజ్వేల్ కేంద్రంలో సీఎం కేసీఆర్ నామినేషన్ కార్యక్రమానికి వెళ్లి తిరిగి కుకునూరుపల్లి వైపు నుంచి మోటార్ సైకిల్ పై కొండపాకకు వెళ్తుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో అదుపుతప్పి స్తంభానికి ఢీకొట్టారు. దాంతో వారు కింద పడిపోయారు. వారిద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

నిర్వాసితులకు అండగా సీఎం కేసీఆర్



తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌లో ఉన్న మల్లన్నసాగర్ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. గురువారం మల్లన్న సాగర్ నిర్వాసితులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మాలను పత్రాలను ప్రతాపరెడ్డికి అందించారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.

మెదక్‌లో కాంగ్రెస్ విజయం ఖాయం



నవతెలంగాణ - నిజాంపేట

మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తున్నారని జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా మైనంపల్లి రోహిత్ రావు విజయాన్ని ఆపలేరన్నారు.

ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

ఎన్నికల పారదర్శకతపై నేరుగా సంప్రదించండి
మెదక్ జిల్లా ఎన్నికల పోలీస్ పరిశీలకులు
సి.సంతోష్‌కుమార్ తుకారాం

నవతెలంగాణ - మెదక్

ఎన్నికలను ప్రభావితం చేసే అనుమానాస్పద అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల పోలీస్ పరిశీలకులు డీఐజీ సి.సంతోష్ కుమార్ తుకారాం ఆదేశించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మెదక్ జిల్లాకు పోలీస్ అబ్జర్వర్‌గా డిఐజి సి.సంతోష్ కుమార్ తుకారం విచ్చేశారు. జిల్లా ఎస్పీ పి.రోహిణి ప్రియదర్శిని ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా శాంతిభద్రతల నిర్వహణ, అంతర్‌రాష్ట్ర, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, ఇప్పటి వరకు జిల్లాలో పట్టుబడిన అక్రమ మద్యం, డబ్బు, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాల వినియోగింపు, పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక చర్యలు తదితర అంశాల పై చర్చించారు. అనంతరం నర్సాపూర్ బివిఆర్ఐటి కళాశాలలోని ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ను సందర్శించి అక్కడ ఏర్పాటుచేసిన రిజిస్టర్ ను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా మెదక్ ఐడివోసి లో ఏర్పాటుచేసిన రెసిడెన్స్ క్వాటర్ సైట్ లో మాట్లాడారు. మెదక్ జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎక్కడైనా ఎన్నికల ప్రభావిత అంశం ప్రజల దృష్టికి వస్తే నేరుగా తన మొబైల్ నంబర్ 8125390500కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.



జిల్లా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ఎన్నికలకు సంబంధించిన ప్రభావిత అంశాల పైనే దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్.మహేందర్, తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి, నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్, ఎస్బి సిఐ సందీప్ రెడ్డి, నర్సాపూర్ ఎస్సై శివ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ యువత అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ ముదిరాజ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డిల సమక్ష్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను ఆదుకుంటుందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ది సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ చిట్కుల్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్ పాషా, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మన్నె ధర్మెందర్, మండల యువత అధ్యక్షులు రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, కేసీఆర్ పాలన పట్ల ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరామని ఏడెడ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ



కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కృష్ణారెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, గెలుపొందిన అనంతరం ప్రవేశ పెట్టబోయే పథకాల పట్ల ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. మండల అధ్యక్షుడు మైలారం బాబు మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పని చేసి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చిన వారికి సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, సుధాకర్, మల్లా రెడ్డి, సత్తి రెడ్డి, మల్లయ్య, తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-చేగుంట

గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో ఆదర్శంగా నిలిచాయని, చేగుంట మండల రాంపూర్ గ్రామ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్ అన్నారు. మండలంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేంద్ర మాజీ మంత్రి బసవరాజ్ పటేల్ హాజరయ్యారు. గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సర్పంచ్ కాశ బోయిన భాస్కర్ మాజీ కేంద్రమంత్రి బసవరాజ్ పాటిల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే రాంపూర్ గ్రామ అధ్యక్షుడు సతీష్, సీనియర్ నాయకులు సండ్రుగు శ్రీకాంత్, పంబాల నాగరాజు, సోముల తండా ఉపసర్పంచ్ శ్రీనివాస్, రాంపూర్ వార్డు సభ్యులు వెంకటేష్, 200 మంది వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ



గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, బీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని పలువురు దాచారం గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారని మండలాధ్యక్షులు రత్నాకర్ రెడ్డి గురువారం తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రంగోని రాజు, వడ్లకొండ శ్యాం పాల్గొన్నారు.

భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్ కార్యక్రమానికి తూప్రాన్ మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షులు బొల్లం పల్లి బాబుల్‌రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ నుండి మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్ గౌడ్‌ల ఆద్వర్యంలో భారీగా తరలివెల్లారు. మండలంలోని 14 గ్రామ పంచాయితీల నుంచి సుమారు రెండు వేల మంది నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీగా తరలివెల్లారు. కేసీఆర్ జిందాబాద్, బీఆర్ఎస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెల్లారు.

గజ్వేల్ సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదిస్తుంది

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అభివృద్ధి సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ చైర్మన్ లక్ష్మి కాంతారావు అన్నారు. గురువారం సీఎం కేసీఆర్ నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినది గజ్వేల్‌లో వేరే పార్టీకి స్థానం లేదన్నారు. 50 సంవత్సరాలు కాంగ్రెస్, 20 సంవత్సరాలు టీడీపీ పరిపాలించిన గజ్వేల్ అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదన్నారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని దేశ విదేశాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, ముఖ్య మంత్రులు గజ్వేల్ ప్రాంతాన్ని మోడల్ ప్రాంతంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ మండల జడ్పిటిసి పంగ మల్లేశం,కొట్టాల యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, స్థానిక నాయకులు శ్యామల మల్లేశం యాదవ్, వసీంఖాన్, జాఫర్ ఖాన్ ఉన్నారు.

ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికలు అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్నాయని బీజేపీ మేనిఫెస్టో కన్వీనర్ కప్పర ప్రసాద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్‌లు అన్నారు. గురువారం గాడిపల్లి నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవమే ఈటెల రాజేందర్ అని అన్నారు. ఈటెలను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలు గెలిచినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యేళ్ల రాంరెడ్డి, జశ్వంత్ రెడ్డి మాజీ మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, రాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, కొన్నే రాజిరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, రాజేశం, వెంకట్ గౌడ్, వెంకట్ రెడ్డి, నరేష్, గాడిపల్లి అనూఫ్ పాల్గొన్నారు.

సతీష్ కుమార్ విజయానికి పోచమ్మ తల్లికి పూజలు

నవతెలంగాణ-అక్కన్నపేట : మండలంలోని రామవరం గ్రామంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ మూడో సారి విజయం సాధించాలని గురువారం పోచమ్మ తల్లికి ఎంపిటిసి లింగాల శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ లక్ష్మీ బిల్ నాయక్, జడ్పిటిసి మంగా శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని, సతీష్ కుమార్ హ్యాట్రిక్స్ సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎడబోయిన మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

